ISBN 978-81-933256-2-9

# యు.జి.సి. జాతీయ సదస్సు

21, 22 జూలై 2017





# అంతర్జాలంలో తెలుగు సాహితీ సౌరభం

సంపాదకులు

డా॥ జి. పద్మప్రియ

తెలుగుశాఖ

దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ డిగ్రీమహిళా కళాశాల (ఎ)

నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆం.ప్ర.

Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

ISBN 978-81-933256-2-9

యు.జి.సి. జాతీయ సదస్సు

21, 22 జూలై 2017

# అంతర్జాలంలో
# తెలుగు సాహితీ సౌరభం

అధ్యక్షులు

డా॥ సి.హెచ్. మస్తానయ్య, ప్రిన్సిపాల్

సంపాదకులు

డా॥ ఓ.పద్మప్రియ

సహ సంపాదకులు

డా॥ కె.కరుణశ్రీ

శ్రీమతి ఆర్. లక్ష్మీ కాంతం

డా॥ ఎస్.దివిజా దేవి

శ్రీ ఎమ్. వెంకటరావు

తెలుగుశాఖ

దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల (ఎ)

నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆం.ప్ర.

Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

# విషయసూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | కీలకోపన్యాసం | - ఆచార్య మధుజ్యోతి | 1-24 |
| 2. | అంతర్జాలం - సాహిత్య విమర్శ, పరిభాష - పదజాలం | -డా॥సి. హెచ్. లక్ష్మణ చక్రవర్తి | 25-34 |
| 3. | అంతర్జాల తెలుగు రేడియో - ప్రసార గూళ్ళు | -డా॥ పి. విజయకుమార్ | 35-43 |
| 4. | తెలుగు సాంకేతిక పరిజ్ఞానం - సాహిత్యం | - డా॥ పుట్ల హేమలత | 44-51 |
| 5. | ఆకాశవీధిలో....! | - డా॥ కె. కరుణశ్రీ | 52-54 |
| 6. | సామాజిక మాధ్యమాల నోట్ల 'కళకళ | - డా॥ యస్. దివిజాదేవి | 55-60 |
| 7. | అంతంలో మెర్సి మార్గరేట్ కవిత్వశాల | - రావిరాల లక్ష్మీకాంతం | 61-66 |
| 8. | గళం నుంచి జాలం వరకు బాల సాహిత్యం | -డా॥ గోపవరం పద్మప్రియ | 67-70 |
| 9. | సామాజిక మాధ్యమాల్లో సాహిత్యం (వాట్సప్, ఫేస్‌బుక్) | - మావిశ్రీ మాణిక్యం | 71-74 |
| 10. | అంతర్జాలంలో తెలుగు సాహిత్య వైభవం | - టేకుమళ్ళ వెంకటప్పయ్య | 75-81 |
| 11. | అంతర్జాలం తెలుగు సాహిత్య బ్లాగులు | - డా॥యం. గిరిబాబు, యం.ప్రసాద్. | 82-87 |
| 12. | వెబ్ పత్రికలు - తెలుగు కవితా సౌరభం | - నల్లపనేని విజయలక్ష్మి | 88-95 |
| 13. | అంతర్జాలంలో తెలుగు సాహిత్య పత్రికలు | -డా॥ మన్యం నరసింహులు | 96-100 |
| 14. | అంతర్జాలంలో సాహిత్య ప్రస్థానం | - కె. గౌరీ శంకర్ | 101-105 |
| 15. | అంతర్జాలంలో వెలుగులీనుతున్న పుటపర్తి సాహిత్య సుధ | - డా॥ పి.వి.లక్ష్మణరావు | 106-111 |
| 16. | అంతర్జాలంలో తెలుగు భాషా - సాహిత్యం | -డా॥జి.వెంకటలాల్ | 112-121 |
| 17. | అంతర్జాలంలో తెలుగు సాహితీ సౌరభం | - డా॥ ఇనగంటి భాగ్యరేఖ | 122-154 |


Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

# ఆకాశ వీధిలో.....!

డా॥ కె. కరుణ శ్రీ
డి.కె. దబ్ల్యూ కళాశాల
నెల్లూరు

'కాలోహ్యయమేయం విపులాచపృథ్వీ' అని మహాకవి కాళిదాసు అన్నట్లుగా కాలం అమేయమైంది. ఈ భూమి చాలా విశాలమైంది. కానీ ప్రస్తుతం ఈ విశాల భూ ప్రపంచంలో ఎక్కడెక్కడో ఉన్నవాళ్ళ దూరాలను దగ్గర చేస్తూ, అమూల్యమైన సమయాన్ని ఆదాచేస్తూ, కాల, ప్రాంత, వర్గ భేదాలు లేకుండా అందరికీ రసాస్వాదన వీలును కలిగిస్తుండేది మాత్రం అంతర్జాలమే.

'కొత్త పాతల మేలు కలయిక క్రొమ్మెఱుంగులు జిమ్మగా' అని గురజాడ అన్న మాట ఇక్కడ సరిగ్గా సరిపోతుంది. అంతర్జాలంలో సాహిత్యం పాతదైనా మాధ్యమం కొత్తది. కొత్త పాతల కలయిక ఎప్పుడైనా ఎక్కడైనా కొత్త వెలుగులనే ప్రసరిస్తుంది. సాహిత్యం తొలి అడుగులు వేస్తున్న నన్నయ పూర్వం నుంచి మనం సాహిత్యాన్ని పరిశీలిస్తే సాహిత్య ప్రకటిత మాధ్యమాలను మనం క్షుణ్ణంగా అర్థం చేసుకోవచ్చు. సాహిత్యం మాధ్యమం మీద ఆధారపడుతుందా? మాధ్యమం యొక్క ప్రభావం సాహిత్యం మీద ఉంటుందా? అని ఆలోచిస్తే మాధ్యమం వల్ల సాహిత్యం ఎక్కువ మందికి చేరువ కాగలుగుతుందనేది తిరుగులేని వాస్తవం.

తాటాకుల మీద కవిత్వం రాసే రోజుల్లో ఒకటి, అర ప్రతులతో సాహిత్యం అతికొద్దిమందికి మాత్రమే చేరువగా మరెంతో మందికి అందని ద్రాక్షలాగా నోరూరించేది. ఆ సాహిత్యాన్ని కాలపరీక్షకు నిలబడి ఎన్నో అవాంతరాలను దాటి కాపాడుకోవడం బ్రహ్మప్రళయంగా ఉండేది. అందుకే అతి విలువైన, వారసత్వ సంపదగా భావించే సాహిత్యం ప్రతి భాషలోనూ ఎంతో కొంత అంతరించిపోయింది. ముద్రణా యంత్రాల ఆవిర్భావంతో సాహిత్యం పెనుమార్పుకు గురై వేల ప్రతులతో లక్షలాదిమందికి చేరువైంది. సాహిత్యాన్ని కాపాడుకోవడం మునుపటంత కష్టం కాకపోయినా అసాధ్యంగా కాలేదు.



ISBN 978-81-933256-2-9

Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

కానీ పుస్తకాలు చెదపట్టకుండా, చిరగకుండా, పాడవకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత కొంత మన మీద పడింది. ఆ బాధ, బాధ్యతలను కూడా తొలగించి ఒక శాశ్వతత్వాన్ని సాహిత్యానికి కల్పిస్తోంది అంతర్జాలం. ఒక్క స్పర్శ (టచ్ స్క్రీన్)తో మన కళ్ళ ముందు నన్నయ నుంచి నేటి దాకా సాహిత్యమంతా అంతర్జాలంలో ప్రత్యక్షమౌతుంది.

అంతర్జాలంలో తెలుగు సాహిత్యాన్ని గురించి చెప్పాలంటే ప్రత్యేకంగా సాహిత్యరచనలో వచ్చిన వైవిధ్యమేమీ లేదు. కేవలం దాన్ని మన ముందు ఉంచడంలోనేన అంతర్జాల మాయాజాలమంతా ఉంది. ఇతివృత్తంలో, ప్రక్రియలో, భాషలో. సాహిత్య పరంగా ఏ మార్పు కన్పించకపోయినా మాధ్యమం కల్పించే వెసులుబాటైన సహృదయుడికి సాహిత్యాన్ని చేతికందేంత దూరంలో ఉంచడాన్ని అంతర్జాలం సంపూర్ణంగా నిర్వర్తిస్తుంది. మనకిష్టమైన వస్తువు యోజనాల దూరంలో ఉంటే దాన్ని వ్యవప్రయాసల కోర్చి మనింటికి తెచ్చుకోవడం ఎంత కష్టం. అదే వస్తువు మన ఇంటి పెరట్లో ప్రత్యక్షమైతే ఎంత సుఖం. అదే సుఖాన్ని, అదే ఆనందాన్ని ఇప్పుడు మన పెరట్లో కూడా కాదు. అంతదూరం కూడ ఎందుకులే అని మన అరచేతుల్లోకి తీసుకొస్తోంది అంతర్జాలం. మనకి ఎన్ని ఆనందాలున్నాయో వాటన్నింటితో పాటు తెలుగు సాహిత్యాన్ని కూడా మనకు చేరువచేస్తూ ద్రాక్షాపాకం కన్నా మరింత సులభ రసాస్వాదనను సహృహయులకు అంతర్జాలం కలిగిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. సాహిత్యరసాస్వాదనను సాహిత్య ప్రకటిత మాధ్యమాలతో పోలిస్తే తాటాకు ప్రతుల మీద సాహిత్యం వెలువడిన కాలం నారికేళ మాధ్యమమైతే, ముద్రణా మాధ్యమం కదళీ మాధ్యమమౌతుంది. అంతర్జాల మాధ్యమాన్ని ద్రాక్షమాధ్యమంగా అభివర్ణించవచ్చు.

అంతర్జాలంలో ఎవరైనా, ఎక్కడనుంచైనా తమ సాహిత్యాన్ని అత్యంత వేగంగా ఒక్క క్లిక్‌తో కోట్లమందికి చేరువ చేయవచ్చు. దీన్ని భద్రపరుచుకోవడమూ తేలికే. ఇన్ని లాభాలున్న అంతర్జాలంలో లోపాలేమీ లేవా అంటే ఉన్నాయి. ఇంతుకు ముందు పత్రికలలో సాహిత్యాన్ని ప్రచురించాలంటే అది ఎడిటింగ్ గుర్రై కొంత కత్తిరించబడి, కుదించబడి కవి నుంచి సహృదయుడికి వేరే లోపు కొంత సంస్కరించబడేది. కాని ఇప్పుడు అలాకాదు. మనం ఏది రాసినా అంది ఎలా ఉన్నా కాకిపిల్ల సామెతగా మన రచన మనకు అద్భుతంగా కనబడి వెంటనే అంతర్జాలంలో ప్రవేశపెట్టొచ్చు. ఇక్కడ



ISBN 978-81-933256-2-9

Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

హద్దులు మనమే నిర్ణయించుకోవాలి. కనుక ఈ విషయంలో వ్యక్తి గుణగణాలు కొంత ఈ హద్దు విషయంలో పాత్ర వహిస్తాయనడంలో సందేహం లేదు. హద్దుల్లేవు కనుక సాహిత్యం పుంఖాను పుంఖాలుగా చేరి వాసికన్నా రాశిని పెంచే ప్రమాదం ఉంది. మరో సమస్య మన ఆరోగ్యానికి సంబంధించినది. ఎక్కువ సేపు మనం అంతర్జాలంలో సాహిత్యరసాస్వాదన చేయలేం కారణం కంటి చూపు దెబ్బతింటుంది కనుక.

అంతర్జాలంలో సాంకేతిక పరంగా, భాష విషయంలో ఇంకా రావల్సిన మార్పులు కూడా చాలా ఉన్నాయి. తెలుగులాంటి ప్రాంతీయ భాషల్లో టైపింగ్‌లో కొన్ని సమస్యలున్నాయి. వాటిని పరిష్కరించడంతో పాటు ఏకీకృతం చేయాల్సిన అవసరమూ ఉంది. తెలుగు టైపింగ్‌కు కూడా ఆంగ్లభాషలో లాగ స్పెల్‌చెక్ లాంటివి తప్పనిసరిగా అందుబాటులో ఉంటే బాగుంటుంది.

కాబట్టి అంతర్జాలం ద్రాక్షమాధ్యమంలా చాలా సౌలభ్యాలతో కూడి ఉన్నా అప్పుడప్పుడు, అక్కడక్కడా దాని పులుపును కూడా భరించక తప్పదు. ఏది ఏమైనా అంతర్జాలమనేది ఒక అత్యద్భుత మాధ్యమంగా మనం అంగీకరించక తప్పదు.



ISBN 978-81-933256-2-9

Principal
?.K.Govt. College for Women (A)
NELLORE.